క్లుప్తంగా

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



మాట్లాడుతున్న పీఓ ఉమాభారతి

గంట్యాడ: పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఐసీడీఎస్ పీఓ డి.ఉమా భారతి అన్నారు. మండలంలోని బోనంగి, కొఠారుబిల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళ వారం నిర్వహించిన పోషణ మాసోత్సవాలకు ఆమె హాజరయ్యారు. ఈసందర్భంగా బాలింత లు, గర్భిణులకు పౌష్టికాహారం, చిన్నారుల సం రక్షణపై, తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పీఓ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెం టనే ముర్రు పాలు తాగించాలన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వా లని, ఆరునెలలు దాటిన తర్వాత తల్లిపాలు కొనసాగిస్తూ,బాలమృతం తినిపించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనూరాధ, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పైడితల్లమ్మగా రాజరాజేశ్వరీదేవి



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

బొండపల్లి: విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాల నేపథ్యంలో దేవుపల్లిలోని రాజరాజే శ్వరీదేవి ఆలయంలో అమ్మవారు మంగళ వారం పైడితల్లమ్మగా భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ అర్చకులు దూసి శ్రీధర్ శర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివ చ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



రిలే నిరాహార దీక్షలో జిందాల్ నిర్వాసితులు

శృంగవరపుకోట: బొడ్డవరలో జిందాల్ నిర్వాసి తుల రిలే నిరాహార దీక్షలు యథాతథంగా మంగళవారం కొనసాగాయి. తమ భూములు తమకివ్వాలని వాళ్లంతా నినాదాలు చేశారు. పేదలను కొట్టి పెత్తందారులు దోచుకుంటుం టే.. ప్రజలకు రక్షణ కంచెలా ఉండాల్సిన వ్యవ స్థలు, ప్రజాప్రతినిధులు కార్పొరేట్ కంపెనీలు విసిరే కరెన్సీ ముందు మోకరిల్లి తమకు ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

మురుగును తొలగించారు



మురుగును నిల్వలేకుండా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

సాక్షి ఎఫెక్ట్...

గుర్ల: మండలంలోని కోటగండ్రేడు కుమ్మరివీ ధిలో మురుగునీరు నిలి చిపోయిన విషయమై 'దుర్వాసనతో ఇబ్బం దులు' అనే శీర్షికన సోమవారం ప్రచురితమైన వార్తకు అధికా రులు స్పందించారు. మురుగునీటిని మళ్లిం చారు. కుమ్మరివీధిలో మురుగు నీరు నిల్వ లేకుండా చేశారు. బ్లీచింగ్ చల్లారు. నీరు నిల్వలేకుండా పరిశుభ్రంగా ఉంచినట్టు పం చాయతీ కార్యదర్శి కమల తెలిపారు.

నేటి నుంచి ఆధార్ శిబిరాలు



పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర

గజపతినగరం: జాతీయ పోస్టల్ వారోత్సవాల నేప థ్యంలో గజపతినగరం సబ్‌డివిజన్ పరిధిలో బుధ వారం నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిం చను న్నట్లు స్థానిక పోస్టల్ ఇన్‌స్పెక్టర్ బి.ఉపేంద్ర తెలిపారు. మండల కేం ద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈనెల 8,9వ తేదీల్లో మదుపాడ సాయిగౌతమ్ స్కూల్లో, 10,11వ తేదీల్లో సురేష్ పాఠశాలలో, 13,14వ తేదీల్లో గజపతినగరంలో ప్రత్యేకంగా ఆధార్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొబైల్ నంబర్ అప్డేట్, పుట్టిన తేదీ సవరణ, తదితర సేవలు ఈ శిబిరాల్లో అందిం చనున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రీసర్వేతో భూసమస్యలకు పరిష్కారం

దత్తిరాజేరు: రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మండల సర్వేయర్ అప్పలస్వామి అన్నారు. మండలంలోని దాసు పేట, ఎస్.చింతలవలస, భోజరాజపురం గ్రామాల్లో చేపడుతున్న రీసర్వేను మంగళ వారం ఆయన పరిశీలించారు. సర్వే సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. రైతుల సమ క్షంలో సర్వే చేయాలని, తప్పులు, పొరపాట్లకు తావివ్వొద్దని చెప్పారు. దూర ప్రాంతాల్లో నివాసముం టున్న భూయజమానులకు సమా చారం అందించి, వారు వచ్చిన తర్వాతే సర్వే చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

ఘనంగా నందెన్న ఉత్సవాలు ప్రారంభం



కొత్తవలస: మంగళపాలెంలో నందెన్న విగ్రహాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు



కొత్తవలస :గులివిందాడలో పూజలందుకుంటున్న గౌరీపరమేశ్వర్లు

బొండపల్లి: గౌరీ పౌర్ణమి సందర్భంగా మండలం లోని గొల్లుపాలెం గ్రామంలో నందెన్న,గౌరమ్మ ఉత్సవాలు సోమవారం రాత్రి ఘనంగా ప్రారంభ మయ్యాయి. ముందుగా నందెన్న,గౌరమ్మ విగ్ర హాలను గ్రామస్తులు మేళతాళాలు, డప్పు వాయి ద్యాలతో ఊరే గించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన మంటపం వద్ద విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు.మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు, దీపారాధన చేశారు.

భక్తి శ్రద్ధలతో..

కొత్తవలస: మండలంలోని మంళపాలెం, గులివిం దాడ గ్రామంలో నందెన్న నవరాత్రి ఉత్సవాలు సోమవారం రాత్రి ప్రారంభమయ్యాయి. గౌరీపర మేశ్వర్ల విగ్రహాలను, లక్ష్మీదేవికి ప్రతిరూపమైన వరి దుబ్బును మంటపాల్లో ప్రతిష్ఠించారు. గౌరీ దేవిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించడం అనాధిగా వస్తున్న ఆచారమని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించి తొమ్మిదో రోజున అనుపో త్సవం నిర్వహిస్తాని నిర్వాహకులు తెలిపారు.



వేపాడ: వేపాడలో గౌరీపరమేశ్వర్లను ఊరేగింపుగా గద్దె వద్దకు తీసుకువెళుతున్న భక్తులు

వేపాడలో...

వేపాడ: మండల కేంద్రం వేపాడతో పాటు జంట గ్రామం వల్లంపూడి ప్రజల ఆరాధ్యదైవం గౌరమ్మ సంబరాలు సోమ వారం రాత్రి ప్రారంభమ య్యాయి. పూర్వీకుల నుంచి వస్తున్న సాంప్ర దాయం ప్రకారం ఒక ఏడాది వల్లంపూడి గ్రామస్తు లు గౌరమ్మను ప్రతిష్ఠిస్తే.. మరోఏడాది వేపాడలో ప్రతిష్ఠిస్తుంటారు. ఆచార, సాంప్రదాయాల్లో భాగం గా ఈ ఏడాది వేపాడలో ఉత్సవాలు నిర్వహిస్తు న్నారు. అమ్మవారి పుట్టినిల్లుగా పేరున్న విశ్వబ్రా హ్మణుల ఇంటి వద్ద నుంచి గౌరీ ,పరమేశ్వరుల విగ్రహాలను ఊరేగిస్తూ వేపాడలో గుత్తివారి గద్దెకు తీసుకెళ్లి కొలువుదీర్చి పూజలు చేశారు. కార్తీక పౌర్ణ మి వరకు ఇక్కడ గౌరీపరమేశ్వరులు నిత్యపూజలు అందుకుంటారు.



బొండపల్లి: గొల్లుపాలెంలో నందెన్న ,గౌరమ్మ విగ్రహాలును ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

పౌష్టికాహారంతో ఆరోగ్యం



పౌష్టకాహార ప్రదర్శనను తిలకిస్తున్న గర్భిణులు, బాలింతలు

లక్కవరపుకోట: పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ సూప ర్‌వైజర్ పి.భాగ్యలక్ష్మి అన్నారు.పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గొల్జాం గ్రామ అంగ న్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికా హారంపై మంగళవారం అవగాహన కల్పించారు.గర్భి ణులు,బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసు కోవాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఆకు కూర లు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు.పెరటి తోటల పెంపకం చేపట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన ఆకట్టుకుంది.

లచ్చింపేటలో పశువైద్య శిబిరం



పాడిరైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు అందజేస్తున్న పశువైద్యాధికారులు

లక్కవరపుకోట: మండలంలోని లచ్చింపేట గ్రామంలో కొత్తవలస ప్రాంతీయ పశువైద్యాధికారి కన్నంనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో మల్లివీడు పశువైద్యాధికారి సింగపల్లి సత్యనారాయణ 78 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేశారు. ఈసందర్భంగా పశువైద్యా ధికారులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పశువులు ఎక్కువగా గర్భకోశ వ్యాధితో బాధపడుతున్నాయని, ఈ వ్యాధి వల్ల పశువులు సకాలంలో యదకు రావని, క్రమేపీ నిరసించిపోతాయని తెలిపారు.అలాగే పశు వుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి,లంపీ స్కిన్ వ్యాధు లపై పాడిరైతులకు అవగాహన కల్పించారు. అనం తర పశువులకు సంబంధించిన మినరల్ మిక్చర్ ప్యాకెట్లను పాడి రైతులకు అందజేసారు. సర్పంచ్ భూమిరెడ్డి ఎర్రయ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుర్తింపు కార్డుల అందజేత



ఐడెంటిటీ కార్డులను చూపిస్తున్న విద్యార్థులు

లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు జామి మండ లంలోని కలగాడ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బాదిరెడ్డి సత్యసముద్రుడు ఐడెం టిటీ (గుర్తింపు) కార్డులు సమకూర్చారు. వీటిని హైస్కూల్‌లో హెచ్‌ఎం జామి అప్పలనాయుడు, గ్రామ పెద్దలు కొట్యాడ మహేష్, తదితరుల చేతుల మీదుగా విద్యార్థులకు విద్యార్థులకు మంగ ళవారం అందజేశారు. దాతకు హెచ్‌ఎం, ఉపాధ్యా యులు కృతజ్ఞతలు తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డిని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే, అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకురాలు శోభా హైమావతి తాడేపల్లిలో మంగళవారం మర్యాద పూర్వకం గా కలిశారు. ఎస్.కోట నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని జగ న్మోన్‌రెడ్డి సూచించినట్టు ఆమె తెలిపారు.

– శృంగవరపుకోట

సత్కారం



అప్పలరాజును సత్కరిస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

బొండపల్లి: ఏరంగంలోనైనా అంకిత భావంతో పని చేసే వారికి సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పని చేసి ఉద్యోగ విర మణ చేసిన దాసరి అప్పలరాజును రెవెన్యూ ఉద్యోగులు,సిబ్బంది మంగళవారం ఘనంగా సత్కరించారు. డీటీ రాజేశ్వరరావు,ఆర్‌ఐ హరికృష్ణ ,వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పైడితల్లికి ప్రణమిల్లి..



సిరిమాను ఊరేగింపులో భక్తజనం (ఇన్‌సెట్‌లో) సిరిమాను అధిరోహించిన పూజారి బంటుపల్లి వెంకటరావు



అంజలి రథం..

విజయనగరం/విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పైడితల్లి సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా మంగళవారం జరిగింది. నెల రోజుల పాటు జరిగే పైడితల్లి జాతర మహోత్సవాల్లో గడి చిన మూడు రోజుల జాతరకు ఉత్తరాంధ్ర నలుమూ లల నుంచి భక్తజనం పోటెత్తారు. వేకువజామున మూడు గంటల నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకు దైవదర్శనం కల్పించగా, గడిచిన మూడు రోజుల్లో దాదాపు 70 వేలకు పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు అధికారుల అంచనా.

ఘటాల వద్ద మొక్కుల చెల్లింపు..

సిరిమానోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తుల్లో అమ్మవారిని నేరుగా దర్శిం చుకోలేని వారు ఘటాల వద్ద పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి, టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా ఇవ్వాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధి ల్లాలని వేడుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన పైడితల్లికి ఏటా చాలామం ది భక్తులు అమ్మవారి వద్ద కోరికలు చెప్పి అవి తీరిన తర్వాత ఇలా మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

భక్తుల సేవలో స్వచ్ఛంద సంస్థలు..

విజయనగరం ఉత్సవాలతో పాటు పైడితల్లి తొలేళ్ల సంబరం, సిరిమానోత్సవానికి విచ్చేసే భక్తులకు తాగునీరు, మజ్జిగ, భోజనం పంపిణీల్లో పలు స్వచ్ఛంద సంస్థలు నిమగ్నమయ్యాయి. అమ్మవారి భక్తులకు సేవ చేస్తే అమ్మవారి నిజమైన ఆశీస్సులు అందుతాయన్న విశ్వాసం వ్యక్తం చేస్తూ భక్తులకు అవసరమైన సేవలందించడంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ముందు న్నారు. దర్శనానికి క్యూలైన్‌లో నిల్చొన్న వారికి తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అం దించడంతో పాటు పులిహోర పొట్లాలు ఇచ్చి భక్తుల ఆకలి తీర్చారు. మరోవైపు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా అధికార యం త్రాంగం చర్యలు చేప ట్టింది. ముఖ్యంగా పోలీస్ యంత్రాంగం సీసీ కెమెరాలు, డ్రోన్ లతో ఎప్పటికప్పుడు భద్రతా చర్యలను పర్యవేక్షిస్తూ వచ్చారు.

మూతబడిన రైల్వే అండర్ బ్రిడ్జి

- పట్టాలపై నుంచే రాకపోకలు సాగిస్తున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



మూడు రోజులుగా మూతబడిన రైల్వే అండర్ బ్రిడ్జి



రైలు పట్టాలపై నుంచే రాకపోకలు సాగిస్తున్న ప్రజలు

కొత్తవలస: స్థానిక మూడు రోడ్ల జంక్షన్ సమీపం లోని రైల్వే అండర్ బ్రిడ్జిని మూడు రోజుల క్రితం అధికా రులు మూసేశారు. వర్షాలకు అండర్ బ్రిడ్జి పూర్తిగా వరద నీటితో నిండి పోవడంతో వాహ నాలు, పాదచారుల రాకపోకలను అధికారులు నిషేధించారు. ఈ అండర్ బ్రిడ్జి నుంచి మండల కేం ద్రానికి మండలంలోని 17 గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. అయితే బ్రిడ్జి మూసివేయడంతో వీరంతా రాకపోక లు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేక పాదచారులు రైల్వే బ్రిడ్జిపై పట్టా ల మీదుగా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఈ రైల్వే లైన్‌లో నిత్యం వందలాది రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి. పట్టాలు దాటే సమయంలో ఎప్పుడు ఏప్రమాదం సంభవి స్తుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.బ్రిడ్జి అవతలవైపు బాలికల ప్రభుత్వ వసతి గృహాలు ఉన్నాయి. ఆ వసతి గృహాల బాలికలు బ్రిడ్జి క్రింద నుంచే కొత్తవ లస హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళుతుంటారు .బ్రిడ్జి మూసివేయడంతో చేసేది లేక విద్యార్థినులు హాస్టల్స్‌కే పరిమితమయ్యారు.108 వాహనాల రాకపోకలకు అవకాశం లేకపోవడంతో, అధికారుల తీరుపై ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అస హనం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ప్రజా ప్రతినిధు లు,అధికారులు కనీసం పట్టించుకోకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు.

సీజేఐపై దాడి హేయం



ప్లేకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న దళిత విజ్ఞాన వేదిక సభ్యులు

శృంగవరపుకోట: దేశఅత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ భూషన్ రామకృష్ణ గవాయ్‌పై న్యాయవాది రాకేష్‌కిషోర్ బూటు విస రడం హేయమైన చర్య అని దళిత ఉద్యమ నేత ఏ.ఉదయ్‌భాస్కర్ అన్నారు. మండలంలోని శివ రామరాజుపేట గ్రామంలో దళిత విజ్ఞాన వేదిక సభ్యులతో కలిసి చీఫ్‌జస్టిస్ గవాయ్‌పై దాడి అమా నుషం అంటూ మంగళవారం ప్లేకార్డులు ప్రదర్శిం చి నిరసన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థలో రాజ్యాంగ పరిరక్షణ ప్రతినిధులుగా పనిచేయాల్సిన మేధావులు, విద్యావంతులు ఇలా వ్యవస్థల్ని భ్రష్టు పట్టించేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. న్యాయమూర్తిపై దాడికి పాల్పడిన న్యాయవాదిపై కేసు నమోదు చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. దళిత విజ్ఞాన వేదిక సభ్యులు బి.ఈశ్వర రావు, కె.వెంకటఅప్పారావు, మొయ్యి దేవా, కె.నాగ రాజు, కె.అబద్ధం, తదితరులు పాల్గొన్నారు.

గరం గరంగా గ్రామసభ



మూలబొడ్డవర గ్రామసభలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

శృంగవరపుకోట: ఉపాధి కల్పనకు అవకాశం ఇవ్వం డి,ఉద్యోగాలు కల్పించండి అంటూ ఒక వర్గం.. కం పెనీల పేరుతో దోచేసిన మాభూములు మాకు తిరిగి ఇవ్వండి అంటూ మరో వర్గం గ్రామసభలో అర్జీలు ఇవ్వడంతో మండలంలోని మూలబొడ్డవర లో మంగళవారం నిర్వహించిన గ్రామసభ వేడె క్కింది. ముందుగా పంచాయతీ కార్యదర్శి ఎల్.బం గారునాయుడు గ్రామసభలో బడ్జెట్‌ను వివరిం చారు. వివిధ శాఖల ఉద్యోగులు శాఖా పరంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలిపారు. పిల్ల లకు ఉపాధి కల్పన చేయాలని, గిరిజన సంఘం ప్రతినిధి జె.గౌరీష్ తదితరులు వినతిపత్రం అంద జేశారు. జిందాల్ నిర్వాసితులు మాట్లాడుతూ తాము ఎంఎస్ఎంఈ పార్కులకు వ్యతిరేకం కాదని, నాడు జిందాల్ భూములు తీసుకున్న వేళ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేదంటే తమ భూములు తమకు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఎం ఎస్ఎంఈ పార్కుల్లో ఏ పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు, స్థానికులకు ఉద్యోగాలు, ఉపాధి ఎలా ఇస్తారు, పర్యావరణ కాలుష్యం గురించి గ్రామసభల్లో ప్రజలకు వివరించి గ్రామసభ ఆమోదం తీసుకుని భూసేకరణ చేయాలని డిమాం డ్ చేశారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ గత గ్రామసభలో ఇచ్చిన అర్జీలకు అతీగతి లేదని, గ్రామసభలో అంశాలను మినిట్స్‌బుక్‌లో రికార్డు చేయాలని, నిర్వాసితుల దీక్షలపై ప్రభుత్వం స్పం దించి సమాధానం చెప్పాలని కోరారు. గ్రామస ర్పంచ్ మీనా మాట్లాడుతూ తాను గ్రామసభలు ఏర్పాటు చేయలేదని కొందరు తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. పద్ధతి ప్రకారం డీపీఓ, కలెక్టర్ అనుమతిస్తే గ్రామసభలు పెట్టేం దుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, వాస్త వాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. సమావేశం లో ఎంపీపీ సోమేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఎల్.లక్ష్మి, పలువురు ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పని గంటల పెంపు అన్యాయం



ఆశా వర్కర్లతో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినేని

వేపాడ: పనిగంటలను పెంచుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం అన్యాయం,దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షుడు తమ్మి నేని సూర్యనారాయణ మండిపడ్డారు. మండలంలోని బొద్దాంలో ఆశా వర్కర్లతో మంగళ వారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల క్రితం పోరాడి సాధించుకుని రోజుకు 8 గంటల పని విధా నాన్ని పక్కన పెట్టి 10 నుంచి 13 గంటల వరకు కార్మికులతో పని చేయించుకోవచ్చనే నిబంధన తీసుకురావడం సరికాదన్నారు. కార్పొరేట్ సంస్థల కోసం ఇలాంటి మార్పులు తేవడం విచారకరమ న్నారు. రాష్ట్రానికి చెందిన టీడీపీ, జనసేన నేతలు ప్రధాని మోదీ జపం చేస్తున్నారన్నాని విమర్శిం చారు. ప్రశ్నించడానికే పార్టీ పెట్టానన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ కార్మికుల సమస్యలపై ఎప్పుడు ప్రశ్నించారని నిలదీశారు. ఆశా వర్కర్లకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, యాప్‌ల పనిభారం తగ్గించాలని కోరారు. త్వరలో విశాఖలో నిర్వహిం చనున్న సీఐటీయూ జాతీయ మహాసభలకు కార్మికులంతా తరలివచ్చి విజయవంతం చేయా లని కోరారు. సీఐటీయూ పూర్వ జిల్లా కార్యదర్శి చల్లాజగన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి గాడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలు

వేపాడ: మండలంలోని పలు పంచాయతీల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన మంగళవారం గ్రామసభ లు నిర్వహించారు. వేపాడ,శింగరాయి పం చాయతీల్లో నిర్వహించిన గ్రామసభల్లో గ్రామాల అభివృద్ధి, పన్నుల వసూళ్లు, ఆదాయ వనరులపై సమీక్షించారు.అలాగే 2026-2027 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ తయారు చేశారు. గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధి పనులపై చర్చించారు. ఎంపీడీఓ సూర్యనారాయణ, ఏఓ స్వాతి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్లు మిస్ అయ్యాయి



మరుగుదొడ్లు ఉండాల్సిన స్థలం

గుర్ల: దమరసింగిలో స్వచ్ఛభారత్ మిషన్ కింద నిర్మించిన మరుగుదొడ్లు కనపించడం లేదని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో స్వచ్ఛభారత్ మిషన్ కింద ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలన్న ఉద్దేశంతో నిర్మించిన మరు గుదొడ్లను కూల్చేశారన్నారు. ప్రభుత్వ నిధులు, ఆశయం వృథా అయ్యాయని వాపోయారు.